06ATP20_06ATP20.qxd 20-09-2023 PM 11:18 Page 1



## చంద్రబాబునాయుడు అరెస్టుపై తీవ్రంగా స్పందించిన ఉన్నం



నిరసన తెలియజేస్తున్న టీడీపీ నేతలు

**కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం కేంద్రంలో వాల్మీకి సర్కిల్‌లో టిడిపి అధినేత నారాచంద్రబాబునాయుడుకి తోడుగా ఒక నియంత పాలనపై పోరాటం కోసం మేము సైతం రిలే నిరాహార దీక్ష, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసన సభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి, టిడిపి సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, టిడిపి యువనేత ఉన్నం మారుతి చౌదరి, టిడిపి నాయకులు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు రైతులు పెద్ద ఎత్తున హాజరై దీక్షలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే ఉన్నం మాట్లాడుతూ.. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అక్రమంగా కేసు బనాయించి జైలుకు పంపిన జగన్‌రెడ్డి కక్ష సాధింపులో భాగంగా నిన్నటి దినం ఏపి ఫైబర్ నెట్ పిటి వారెంట్ ఏసిబి కోర్టులో దాఖలు చేయడం మొన్నటి దినం ఇన్నర్ రింగ్ రోడ్డు విషయంలో పిటి వారెంట్ వేయడం కేవలం అధినేతపై కక్ష సాధింపు చర్య మాత్రమే కనబడుతుంది. కేవలం కేసుల్లో పస లేకపోయినా అక్రమ కేసులు బనాయించి చంద్రబాబునాయుడని వీలైనన్ని ఎక్కువ రోజులు జైల్లో పెట్టాలని తాపత్రయం ముఖ్యమంత్రిలో కనిపిస్తోంది. దీనిపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆగ్రహంతో ఉన్నారు. దీనికి తగిన మూల్యం రాబోయే రోజుల్లో జగన్ ఆయన ప్రభుత్వం తప్పక చెల్లించాల్సి ఉంటుందని తీవ్రంగా హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి అల్మినేని లక్ష్మినారాయణ, శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్టు బోర్డు సభ్యులు ఆర్‌జి.శివశంకర్, మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ పాపంపల్లి రామాంజినేయులు, రాష్ట్ర మాజీ లీడ్ క్యాష్ డైరెక్టర్ ఆవుల తిప్పేస్వామి, మాజీ సర్పంచు గాజుల శ్రీరాములు, అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు వైపి రమేష్, కళ్యాణదుర్గం మండలం కన్వీనర్ గోళ్ల వెంకటేషులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ నాగరాజు, మాజీ జడ్పిటిసి కొల్లాపురప్ప, మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఒంటిమిద్ది తలారి సత్తి, మాజీ సర్పంచు గోవిందరెడ్డి, అక్కమ్మ గార్ల మాజీ ఆలయ కమిటీ చైర్మన్ గొర్ల గోవిందప్ప, ఉటంకి రామాంజినేయులు, సుబ్బరాయుడు, మల్లిపల్లి నారాయణ, శెట్టూరు మాజీ మండల కన్వీనర్ గురుప్రసాద్, మండల మాజీ ప్రధాన కార్యదర్శి రంగప్ప, 14వ వార్డు గోపాల్, శ్రీరాములు, చెర్లోపల్లి వన్నూరుస్వామి, కొనేసాయినాథ్, తిమ్మాపురం సుధాకర్, కృష్ణప్ప, అనంతపురం పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గుద్దిళ్ల హరి, మంజునాథ్‌రెడ్డి, రాళ్ల అనంతపురం బాపూజి, జగిరెడ్డిపల్లి ఈరన్న, పాలబండ్ల రామన్న, అండేపల్లి గంగాధర్, ఉప్పొంక వెంకటేష్, మల్లి, చంద్రనారాయణపురం ఎరిస్వామి, మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ చెర్లోపల్లి రామన్న, మాకొడికి యల్లప్ప, తుమ్మకుంట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తీటకల్లు సచివాలయంను తనిఖీ

**బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**



రికార్డులు పరిశీలిస్తున్న ఈఓఆర్డీ

మండలంలోని తీట కల్లు సచివాల యంను ఈఓఆర్డి వెంకట్ నాయుడు అకస్మిక తనిఖీ చేశారు. చివాలయ సిబ్బంది హాజరును పరిశీలించిన అనంతరం రికార్డులు పరిశీలించి మూమెంట్ రిజిస్టర్‌ను పరిశీలించి సచివాల యంలో అర్హులైనవారికి సంక్షేమ పథకాలు అందించ డంలో అలసత్వం వహించకుండా చూడాలని అన్నారు. అనంతరం సర్వమిత్ర సర్వేను పగడ్బందీగా చేయాలని అన్నారు.

## మండల వ్యాప్తంగా వినాయక నిమర్జనం



నిమర్జనంకు తరలివెళ్తున్న బొజ్జగణపయ్య

**బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

మండలవ్యాప్తంగా వినాయక చవితి సందర్బంగా ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాలకు మూడురోజులపాటు బొజ్జగణపయ్యకు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించి భక్తిశ్రద్దలతో జగపయ్యను పూజించిన ప్రజలు భుధవారం బొజ్జగణపయ్యను జలదికి తరలించి నిమర్జనం కార్యక్రమంలో ప్రజలు ఊరేగింపుతో వినాయక నిమర్జనం చేశారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం



ఉత్సాహంగా నిమజ్జన కార్యక్రమం

**శెట్టూరు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

వినాయక చవితి సందర్బంగా శెట్టూరు మండల వ్యాప్తంగా వినాయక చవితి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. అందులో భాగంగా నేడు నిమజ్జన కార్యక్రమంని కూడా రంగుల జల్లుకుంటూ డప్పు వాయిద్యాలు ముగించుకుంటూ ఊరేగింపుగా వినాయక నిమజ్జల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంతో భక్తి శ్రద్దలతో జరుపుకున్న చవితి వేడుకలు నేడు నిమజ్జనా కార్యక్రంతో ముగియనున్నాయి. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ వారు గట్టి బందోబస్తు నిర్వహించి శాంతియుతంగా చవితి వేరగాలను నిర్వహించేందుకు సహకరించారు.

## దీక్షకు సంఘీభావం

**అగళి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అగళిలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండి స్తూ జరిగిన రిలే నిరాహార దీక్ష చేస్తున్న గుండుమల తిప్పేస్వామికి మడకశిర నియోజకవర్గం డా.సెల్ ఇన్‌చార్జ్ కృష్ణమూర్తి, ఆశావహులు మల్లికార్జునలు సంఘీభావం తెలిపారు. వారు ఈ సందర్బంగా మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## నేడు టిడిపి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

**అమరాపురం,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న మాజీ జడ్పిటిసి నరసింహమూర్తికి చెందిన ఇండియన్ పెట్రోల్ బంక్ దగ్గర రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యాక్షులు మడకశిర నియోజకవర్గం ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా రిలే నారాహార దీక్షను గురువారం నిర్వహించనున్నట్లు మండల టిడిపి కన్వీనర్ గణేష్,మండల ప్రధాన కార్యదర్శి గౌడనకుంట జయరామ్ తెలిపారు.కావున తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతి నిదులు,నాయకులు,కార్యకర్తలు,టిడిపి అనుభంద సంఘం నాయకులు క్లస్టర్,యునిట్,భూత్ ఇంచార్జ్‌లు టిడిపి అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బైబై గణేష్

## గంగమ్మ ఓడిలోకి గణనాథుడు

**- కంబదూరు మండలంలో కోలాహలంగా వినాయక నిమర్జనం**



నిమర్జనంకు తరలి వెళ్తున్న చెక్ పోస్ట్ ఎస్సీ కాలనీ గణనాథుడు

**కంబదూరు,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త**

కంబదూరు మండలంలో గణేష్ నిమర్జనం భక్తులు,ప్రజలు బుధవారం కోలాహాలంగా జరుపుకున్నారు.వినాయక చవితిని పురస్కరించుకోని మండలాల్లో కోలువు తీరిన గణనాథుడికి మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కంబదూరు మండల కేంద్రంలోని చెక్ పోస్టు ఎస్సీ కాలనీ.పట్టన్న వీది,వైఎస్ఆర్ సర్కిల్,పాత ఎస్సీ కాలనీ నుంచి భారి సంఖ్యలో గణనాథులు నిమర్జనంకు చెరువైపు తరలి వెళ్లాయి.శోభ యాత్రలో యువత,పిల్లల డ్యాన్స్‌లతో హోరెత్తించారు.గణేష్ నిమర్జన యాత్రలో కోలటం,భజనలతో మహిళలు ఉత్సహంగా పాల్గొన్నారు.చెక్ పోస్టు నుండి ఆర్టీసి బస్టాండ్ వరకు భక్తులతో రోడ్లు కిక్కిరిసి పోయాయి.పురవీదుల్లో ఎక్కడ చూసిన గణపతి బప్పా మోరియా నినాదాలు వినిపించాయి.దారిగుండా భక్తుల పూజలతో వినాయక నియర్జనం శోభ యాత్ర శోభయమానంగా సాగింది.ఎలాంటి ఆల్లర్లకు తావు లేకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు.రాత్రి ఆరు గంటలకు చెరువు పమీపంలో గణనాథులను నిమర్జనం చేశారు.శోభ యాత్ర అనంతరం భక్తులకు కార్య నిర్వహకులు ప్రసాదాలు అందజేశారు.

## మీ వెంట మేమున్నాం చంద్రన్నా...

**- ధీక్షలోని తెలుగుతమ్ముళ్లుకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే, మాజీ మార్కెట్‌యార్డు చైర్మెన్, రాష్ట్ర కార్యదర్శి తదితరులు**



సంఘీభావం తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ తదితరులు

**గుంతకల్లు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ అధికారంలో రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమంను కోరుతూ పాలన సాగించిన తమ పార్టీ జాతీయ అధినేత నారా చంద్రబాబునాయుడు పట్ల ప్రస్తుత వైకాపా రాష్ట్ర ప్రభుత్వ పాలకులు కక్ష్య సాధింపు తీరులో విచక్షణ కోల్పోతూ వికృత చేష్టలతో అన్యాయంగా అవినీతి జరిగిందంటూ ఏ సాక్ష్యాలు చూపకుండా అక్రమ ంగా అరెస్ట్ చేసి రిమాండుకు తరలించడం హేయమైన చర్యలని మాజీ ఎమ్మెల్యే ఆర్.జతేంద్రగౌడ్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మెన్ బండారు ఆనంద్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెంకటశివుడుయాదవ్‌లతో పాటు పలువురు పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం గుంతకల్లు పట్టణంలో టిడిపి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు శాంతియుతంగా చేపట్టిన నిరసనగా రిలే నిరాహారదీక్షలు 8వ రోజుకు చేరుకుంది. సదరు దీక్షలో స్థానిక మండలంలోని చిన్నఓబన్న, అనిల్‌కుమార్,అహోబిలేసు, శ్రీనివాసులు,జగదీష్, వెంకటరాముడు, కదిరప్ప,రామచంద్రారెడ్డి, రవి,రఘు,లక్ష్మీనారాయణ,సరస్వతి అను 12మంది పాల్గొనగా వేర్వేరుగా వారితో పాటు పలువురు పార్టీ శ్రేణులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ చంద్రన్నా... మేము మీవెంట ఉన్నామని, ఆణిముత్యంలా మరోమారుగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా సేవలందించాలని ప్రజలు కోరుతున్నారన్నారు.ప్రస్తుతం నిజమైన నాయకుడుగా అర్హత గల ముఖ్యమంత్రిగా చంద్రబాబు పాలన ఉందన్న సత్యాన్ని వారు రుజువు చేస్తున్న తీరు పట్ల వైకాపా పాలకులకు నిద్ర కరువైందని, తక్షణం వారు తమ తప్పులను దిద్దుకోవాలని, లేనిపక్షంలో ప్రజల ఛీత్కారాలతో వారు చరిత్ర హీనులుగా నిలుస్తారన్నారు. రాబోవు ఎన్నికల సమరంలో ప్రజలు తమ విలువైన ఓటు హక్కు సద్వినియోగంతో వైకాపాను రాష్ట్రం నుండి తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామన్నారు. తదుపరి సాయంత్రం ధీక్షాపరులకు టిడిపి శ్రేణులు కొబ్బరిబోండాలను అందించి ధీక్షలను విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జై వినాయకా సెలవిక.... గుంతకల్లులో గణేష్ నిమజ్జన వేడుకలు

**గుంతకల్లు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

జయజయధ్వనాలతో విశేష పూజలతో మూడ్రోజుల పాటు భక్తుల



నీరాజనాలను అందు కున్న విఘ్న వినాయ కుడు ఇక సెలవంటూ గంగ ఒడికి చేరాడు. బుధవారం గుంతకల్లు పట్టణంలో జరిగిన గణేష్ నిమజ్జన వేడుకల సంభరాలుగా యువత కేరింతలు, భక్తుల గానాభజానాలు, చిన్నపిల్లలతో పాటు శ్రీరామచంద్రుని, ఆంజనేయస్వామివార్ల వేషధారణలతో కోలాటాల నడుమ



అంబరాన్ని తాకాయి. పట్టణంలోని 37వార్డులలో చతుర్ధినాడు కొలువుతీరి మూడ్రోజుల పాటు పూజలందుకున్న ఆదిదేవుని ప్రతిమలు అందంగా ముస్తాబుచేసిన ఆయా వాహనాలపై అధిష్టించిన తీరులో నగర ఉత్సవానికై రైల్వే పెవిలియన్ గ్రౌండ్‌కు చేరుకున్నాయి. అక్కడ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు నిమజ్జన ఊరేగింపు వాహనాలకు పండితులతో శాంతి పూజలు నిర్వహించారు. అనంతరం వారు కాషాయ జెండాను ఊపి నిమజ్జనోత్సవ ర్యాలీని ప్రారంభించారు. హరి అండ్ రాము బృంద సభ్యులు రామాయణ పురాణ పురుషులను వేషధారణలతో ప్రజలను రంజింపచేశారు. నిమజ్జన వేడుకలను తిలకించేందుకు ప్రజలు వేలసంఖ్యలో ప్రధాన సర్కిళ్లకు చేరుకోవడంతో పట్టణం జనంతో కిటకిటలాడింది. నిమజ్జనం వేడుకల సందర్బంగా డిఎస్‌పి యు.నరసింగప్ప స్వీయ పర్యవేక్షణలో సిఐలు నేతృత్వంలో జిల్లా నుండి వచ్చిన అదనపు పోలీస్ సిబ్బంది వినాయక విగ్రహాల ఊరేగింపును ప్రశాంతంగా విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్బంగా స్థానిక వర్తక వ్యాపారులు, రాజకీయ పార్టీల నేతలు, పలువురు స్వచ్ఛందంగా పలుచోట్ల ఉచిత అల్పాహారం, మంచినీటి ప్యాకెట్లను అందించారు.

## ఘనంగా జగద్గురు చెన్నబసవ రాజేంద్రస్వామి 96వ జన్మదిన వేడుకలు

**ఉరవకొండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

ఉరవకొండ గవిమఠ సంస్థానం 8వ పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్ర మహాస్వామి 96వ జన్మదినోత్సవ వేడుకలు బుధవారం కర్నాటక రాష్ట్రం టుంకూరులోని శాఖా మఠంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ఆదోని చౌకీ మఠం కళ్యాణిస్వామి, గవిమఠం ఏజెంట్ పి.రాజన్నగౌడ్ స్వామీజీకు పాదపూజ చేసి శాలువాకప్పి స్వామివారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా పీఠాధిపతి మాట్లాడుతూ సర్వేశ్వరుని కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. మఠం అభివృద్ధి చెందడానికి లీజుదారులు సకాలంలో గుత్తలు చెల్లించి అధికారులకు సహకరించాలని సూచించారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగరాదు

**- రాష్ట్ర డైరెక్టర్ సుబ్బరాజు**

**గుత్తి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**



సమావేశంలో రాష్ట్ర డైరెక్టర్ మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి ట్రాన్స్‌కో డివిజన్ వ్యాప్తంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని ట్రాన్స్‌కో సాంకేతిక విభాగం రాష్ట్ర డైరెక్టర్ సుబ్బరాజు సూచించారు. స్థానిక ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ కార్యాలయంలో ఇఇ రాజశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ కారణంగా ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. అవసరమైన చోట్ల సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ రూపొందించాలని సూచించారు. సంస్థ అభివృద్ధికి రెవెన్యూ బకాయిల వసూళ్లలో లక్ష్య సాధన మేరకు సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక ఎఇ కుమార్, లైన్‌ఇన్‌స్పెక్టర్ నాగేంద్రప్రసాద్, డివిజన్ వ్యాప్తంగా ఎడిఇలు, ఎఇలు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ గుత్తికి సహకరించండి : కమీషనర్ శ్రీనివాసులు



మున్సిపల్ సిబ్బంది ర్యాలీ చేస్తున్న దృశ్యం

**గుత్తి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

గుత్తి మున్సిపాలిటీ పరిశుభ్రత బాధ్యతతో ప్రతి ఒక్కరు స్వచ్ఛ గుత్తిగా రూపొందించేందుకు సహకరించాలని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. బుధవారం స్వచ్ఛతా లీగ్ సఫాయిమిత్ర సురక్ష కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రజల్లో అవగాహన నెలకొల్పేందుకు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని చెత్తను మున్సిపల్ వాహనాల సిబ్బ ందికి అందచేయాలని ఈ సందర్బంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ రంగయ్య, ఇంజనీర్ రవికుమార్, వార్డు సెక్రటరీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## అవినీతి జగన్ ప్రభుతాన్ని సాగనంపుతాం



జనసేన నాయకులు మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

రాష్ట్రంలో అవినీతిలో కూరుకపోయిన జగన్ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు జనసైనికులు అవిశ్రాంతంగా పోరాడాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వాసవి మణికంఠ పిలుపునిచ్చారు. స్థానిక ఆర్‌అండ్‌బిలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టిడిపి, జనసేన పొత్తును ఆయన స్వాగతించారు. పవన్‌కళ్యాణ్ పట్ల విమర్శలు మానుకోవాలని ఆయన ఎమ్మెల్యే వైవిఆర్‌కు హితవుకు పలికారు. కసాపురం దేవస్థానంలో హుండీలో చోరికి పాల్పడిన అధికారి అతనితో పాటు వంతపాడుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పొత్తులో భాగంగా అభ్యర్థి ఎవరైనప్పటికి గెలిపించేందుకు కృషిచేస్తామన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు పోతురాజు వెంకటేశ్వర్లు, సురేష్‌రాయల్, నాయకులు నాగయ్య రాయల్, వెంకటపతినాయుడు, బాష, ఖాదర్‌వలి, తదితరులు పాల్గొన్నారు.

## గుత్తిలో అగ్ని ప్రమాదం



అగ్ని ప్రమాదం జరిగిన దృశ్యం

**గుత్తి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

పట్టణంలోని అనంతపురం రోడ్డులో పెట్రోల్ పంపు సమీపంలో వున్న సుల్తానియా ఏజెన్సీ బ్యాటరీ దుకాణంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. బుధవారం ఉదయం గోదాము నుండి పొగలు వ్యాపించడంతో స్థానికులు గమ నించి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం చేరవేశారు. వారు స్పందిచకపోవడంతో చైర్‌పర్సన్ వన్నూర్‌బీ ట్యాంకర్లను ఏర్పాటు చేయించి మంటలను ఆర్పి వేయిం చారు. ఈ సంఘటనలో 6 లక్షల విలువైన బ్యాటరీలు, ఇన్‌వర్టర్లు అగ్నికి ఆహు తయ్యాయని యజమాని నిసార్ తెలిపారు. ప్రమాద సంఘటనకు గల కారణాలు తెలియరాలేదు. అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం

**గుత్తి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**



గణపతి విగ్రహాలను ఊరేగిస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపాలిటీతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో బుధవారం వినాయక నిమజ్జనం ఘనంగా జరిగింది. ఈ సందర్బంగా ప్రత్యే కంగా అలంకరించిన వాహనాల్లో గణపతి విగ్రహాలను వుంచి ప్రధాన రహదారుల్లో ఊరేగించారు. వినాయక మండపాల్లో లడ్డు లకై వేలం పాట నిర్వహించారు. అనంతరం భారీ డప్పుల నడుమ తురకపల్లి సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక నిమజ్జనం ఘాటులో, సూరసింగనపల్లి చెరువులో విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటలు చోటు చేసుకోకుండా ఇన్‌చార్జ్ సిఐ రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**-సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెన్నరాయుడు**

**ఉరవకొండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

ఈనెల 25, 26, 27 తేదీల్లో బాపట్లలో జరిగే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం 22వ రాష్ట్ర మహాసభలకు వ్యవసాయ కార్మికులు పెద్దఎత్తున తరలివచ్చి మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెన్నరాయుడు పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక ఐదుకల్లు సదాశివన్ భవనంలో బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. రాష్ట్ర మహాసభల్లో ముఖ్యంగా రాష్ట్రంలోని వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి పలు కీలక తీర్మాణాలు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా సమగ్ర కేంద్ర వ్యవసాయ కార్మిక చట్టం కోసం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, అటవీ హక్కుల చట్టం, కోనేరు రంగారావు కమిటీ చేసినటువంటి ప్రతిపాదనలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు కార్యచరణ ప్రణాళికను పోరాట కార్యక్రమాన్ని రూపొందించడం జరుగుతుందన్నారు. మహాసభలకు జిల్లా నుండి వ్యవసాయ కార్మికులు తరలిరావాలని చెన్నరాయుడు కోరారు.

## చంద్రబాబు అరెస్టుకు జగన్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు..!

**-రిలే నిరాహార దీక్షల్లో టీడీపీ ముస్లీం మైనార్టీ నాయకులు**



నిరాహార దీక్షల్లో పాల్గొన్న టీడీపీ ముస్లీం మైనార్టీ నాయకులు

**ఉరవకొండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

42 సంవత్సరాల రాజకీయ జీవితంలో మచ్చలేని చంద్రుడిగా తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ, విదేశాల్లోనూ పేరు ప్రఖ్యాతలు గడించిన టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు ముఖ్య మం త్రి జగన్ భారీ మూల్యం చెల్లించుకోకతప్పదని టీడీపీ ముస్లీం మైనార్టీ నాయ కులు అన్నారు. చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ నియోజకవర్గ కేంద్ర మైన ఉరవకొండ పట్టణంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షల్లో భాగంగా బుధ వారం 8వ రోజు ముస్లీం మైనార్టీల ఆధ్వర్యంలో కొనసాగాయి. నియోజకవర్గం లోని ఉరవకొండ, విడపనకల్లు, బెలుగుప్ప, వజ్రకరూరు, కూడేరు మండలాల నుండి వందలాదిగా ముస్లీం మైనార్టీలు, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భం గా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ పాలన దొంగే దొంగ అన్నట్టు కొనసాగుతోందన్నారు. న్యాయ స్థానాలపై తమకు పూర్తీ నమ్మకం ఉందని చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. దీక్షలకు ముస్లీం మత పెద్ద ఖతిబ్‌సాబ్ సంఘీభావం తెలుపగా మైనార్టీ నాయకులు ఖలందర్, చాబాల అల్లాబకాష్, ఖలంధర్, పామిడి నూర్, కమ్మూరుబాషా, వలి, దస్తగిరి, మహమ్మద్, షమ్ము, నూర్, రఫీక్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, జిల్లా ఉపాధ్యక్షులు రేగటి నాగరాజు, నాయకులు ఎస్.విజయ భాస్కర్, నూతేటి వెంకటేష్, దేవినేని పురుషోత్తం, మోపిడి గోవిందు, యర్ర గుంట్ల వెంకటేష్, చాబాల ఎర్రిస్వామి, యేళ్ళ తిమ్మప్ప, బ్రహ్మయ్య, చంద్రబోస్, నెట్టం రాంబాబు, కురుగుంట మలోబులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అప్పులు మాఫీ చేయాలి



అధికారులకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

ఖరీఫ్ పంట కాలంలో వర్షాల జాడే లేక పోవ డంతో తీవ్రమైన దుర్భిక్ష పరి స్థితులు నెలకొన్న కారణంగా ఉరవ కొండ మండ లాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతుల అప్పులున్నీ మాఫీ చేసి కరువు సహాయక చర్యలు చేపట్టాలని సీపీఎం, దాని అనుబంధ ఏపీ రైతు, ఏపీ వ్యవసాయ కార్మిక, కౌలు రైతు సంఘాల నాయకులు ఎస్.మధుసూదన్, జి.శీనప్ప, మురళి, వీరాంజినేయులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని సచివాలయం-4లో అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పంటలు సాగుచేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు 50వేలు, విత్తనం వేయని రైతులకు ఎకరాకు 30వేల రూపాయలు పరిహారం అందించాలన్నారు. వ్యవసాయ కార్మికుల జీవనో పాధికై ప్రతి కుటుంబానికి 25వేలు ఆర్థిక సాయం అందించాలని, ఉపాధిహామీ పథకంలో అదనంగా 100 రోజులు పనులు పెట్టాలన్నారు. కౌలు రైతులకు కౌలు రద్దుచేసి నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతు, కౌలు రైతు కుటుంబాలకు 10 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు.

## కోలాహలంగా గణేష్ నిమజ్జనోత్సవం

**-మేళతాళాలు, డప్పు వాయిద్యాల నడుమ విగ్రహాల ఊరేగింపు**

**-పెన్నహోబిలం, హంద్రీనీవా, హెచ్‌ఎల్‌సీ కాలువల్లో నిమజ్జనాలు**



కోలాహలంగా నిమజ్జనానికి వినాయక విగ్రహాన్ని తరలిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

వినాయక చవితి పర్వదినం సందర్భంగా పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో కొలువుదీర్చిన వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం బుధవార ం 3వ రోజు కోలాహలంగా కొనసాగింది. పదుల సంఖ్యలో విగ్రహాలను ఉదయం నుండి సాయంత్రం వరకు మేళతాళాలు, డప్పు వాయి ద్యాలు మధ్య రంగులు చల్లుకుంటూ ట్రాక్టర్లు, లారీలు, బస్సులు, ఈచర్‌లు, ఆటోలుపై ప్రత్యేకంగా అలంకరించి వినాయక ప్రతిమలను పెట్టి నృత్యాలు చేస్తూ ఊరేగింపులు నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. లత్తవరం, చిన్నముష్టూరు వద్ద హంద్రీనీవా కాలువ, మోపిడి తదితర ప్రాంతాల్లో హెచ్‌ఎల్‌సీ కాలువలు, పీఏబీఆర్, ఎంపీఆర్ కాలువల్లో విగ్రహాలను నిమజ్జనం చేశారు. కాగా విగ్రహాల ఊరేగింపుకు ముందు ఉత్సవ సమితులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నిమజ్జనోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ విహారినాథ్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు.

## బార్ అండ్ రెస్టారెంట్‌పై చర్యలు తీసుకోకుంటే ధర్నాలు, నిరాహార దీక్షలు

**-పంచాయతీ కార్యదర్శికు వినతిపత్రం అందించిన కాలనీ వాసులు**

**ఉరవకొండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త**

పట్టణంలోని గుంతకల్లు రోడ్డులోగల శాంతిభద్రతల సమస్యకు కారణమవుతున్న భవాని బార్ అండ్ రెస్టారెంటుపై చర్యలు తీసుకోని పక్షంలో కాలనీ ప్రజలతో కలిసి ధర్నాలు, నిరాహార దీక్షలు చేపడుతామని 8వ వార్డుకు చెందిన బ్యాళ్ళ ప్రసాద్, బ్యాళ్ళ నాగేంద్ర, కొలేగుండ్ల శేఖర్ స్పష్టం చేశారు. బుధవారం ఈ మేరకు వారు స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జనావాసాల మధ్య నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బార్



పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

అండ్ రెస్టారెంటును తొలగించాలని తాము గడిచిన రెండు నెలల కాలంగా పలుమార్లు మేజర్ గ్రామ పంచాయతీ అధికారులు, రెవిన్యూ, ఎక్సైజ్ అధికారులతోపాటు జిల్లా కేంద్రంలో జరిగిన స్పందన కార్యక్రమంలోనూ నేరుగా కలెక్టర్‌కు వినతిపత్రాలు అందించడం జరిగిందన్నారు. అయితే రెవిన్యూ, ఎక్సైజ్ అధికారులు తూతూమంత్రంగా విచారణ చేసి చేతులు దులుపుకున్నారేతప్ప ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. బార్ అండ్ రెస్టారెంటు నిర్వహణకు అనుమతులు లేవని నోటీసు ఇచ్చి తొలుత మూయించిన మేజర్ గ్రామ పంచాయతీ అధికారులు, పాలకవర్గం ఆ తరువాత బార్ అండ్ రెస్టారెంటు కొనసాగింపుకు సంపూర్ణ సహకారం అందించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. బార్ అండ్ రెస్టారెంటు అక్కడి నుండి తొలగించేంతవరకు తమ పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.

05ATP20_05ATP20.qxd 21-09-2023 AM 12:14 Page 1



## అగ్రిగోల్డ్‌కు ఇచ్చిన హామీని అమలు చేయాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

కదిరి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

అగ్రిగోల్డ్ బాధితులకు ఎన్నికల ముందు జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చి బాధితులను ఆదుకోవాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షులు అత్తారు మహబూబ్‌బాషా డిమాండ్ చేశారు. బుధవారం ఎమ్మెల్యే సిద్దారెడ్డికి అగ్రిగోల్డ్ బాధజతులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మౌజాం, మహబూబ్‌బాషా, దాదాపీర్, ఫకృద్దీన్, ఆనంద్‌బాబు, ఉత్తన్న, ఇర్ఫాను పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనం - లారీ ఢీ - ఒకరికి తీవ్రగాయాలు



ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన మహిళ కాళ్ళు

తనకల్లు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ జాతీయ రహదారిలో బుధవారం ద్విచక్రవాహనం, లారీ ఢీ కొనడంతో మహిళ గీతమ్మకు రెండు కాళ్ళు నుజ్జు నుజ్జు అవ్వడం జరిగింది. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదంకు గల కారణాల గురించి విచారణ చేయగా ద్విచక్రవాహనం కొక్కంటి వైపు వెళుతుండగా కదిరి నుండి వస్తున్న లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. వివరాలలోకి వెళితే సుబ్బయ్య భార్య గీతమ్మ వాళ్ళ అన్న చెక్కవారిపల్లిలో మృతిచెందడంతో అంత్యక్రియలకు వెళుతుండగా కొక్కంటి క్రాస్‌లో ఈ ప్రమాదం జరిగింది. తీవ్రంగా గాయపడిన మహిళను మెరుగైన చికిత్స నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు మరల కదిరి నుండి తిరుపతికి తరలించినట్లు ఎస్సై రాంభూపాల్‌యాదవ్ తెలిపారు. ప్రమాదానికి కారణమైన లారీపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై రాంభూపాల్ యాదవ్ తెలిపారు.

## ఘనంగా గణేశుని నిమజ్జనం



నిమజ్జనానికి తరలుతున్న వినాయకుడి ప్రతిమలు

తనకల్లు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:

వినాయక చవితి పండుగ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలలో వినాయ కుడిని భక్తి శ్రద్ధలతో పూజిం చడం జరిగింది. వినాయక చవితి మూడవ రోజు నిమజ్జ నం సందర్భంగా మండల పరిధిలోని కొక్కంటి క్రాస్, గోవిందువారిపల్లి, బాలసముద్రం ఎస్సి కాలనీ, ముల్లోల్లపల్లి, నల్లగుంట్లపల్లి, బొమ్మలకుంట తదితర గ్రామాల నుండి వినాయకుడి నిమజ్జనానికి భారీ ఎత్తున ప్రజలు, భక్తులు హాజరై స్థానికంగా ఉన్న సిజి ప్రాజెక్ట్‌లో వినాయకుడి ప్రతిమలను నిమజ్జనం చేయడం జరిగింది. ఈ నిమజ్జన కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక ఎస్సై రాంభూపాల్‌యాదవ్ తన సిబ్బందితో పటిష్ట బందోభస్తు నిర్వహించడం జరిగింది. స్థానిక గ్రామ ప్రజలు సాంస్కృతిక కార్యక్రమాలతో, వాయిద్యాలతో డ్యాన్స్‌లు వేసుకుంటూ సంతోషంగా వినాయక నిమజ్జనంను జరుపుకున్నారు.

## కుల,మతాలకు అతీతంగా మండలంలో వినాయకుడి నిమజ్జనం



నిమిజ్జనం కార్యక్రమంలో వాయిద్యాలతో సంబరాలు జరుపుకుంటున్న యువకులు



నిమజ్జనంలో నృత్యం చేస్తున్న మహిళలు

నల్లచెరువు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:

వినాయక చవితి సందర్భంగా మండల కేంద్రంలోని బాబాసాహేబ్ వీధిలో ముస్లిం సోదరులు వినాయకుడి ప్రతిమలను వీధిలో ఏర్పాటు చేసుకొని నిత్యం మూడు రోజులపాటు పూజలు, భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించి విఘ్నేశ్వ రుని ఆశీస్సులు పొందడం జరిగింది. ఈ సందర్భంగా వినాయక చవితి మూడు రోజుల పాటు భక్తులు నిత్యం పూజలతో, ప్రత్యేక పుష్పాలతో అలంకరించి గణనాథుడి శ్లోకాలు కేరింతలతో సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మూడవ రోజు నిమజ్జనం సందర్భంగా వినాయకుడి ప్రతిమలను వీవర్స్ కాలనీ నుండి నల్లచెరువు ఎల్లమ్మ కాలనీ, వాసవి అమ్మవారు ఆలయంలో వెలసిన వినాయకుడు, నల్లగుట్ట వీధిలోని వినాయకుడి ప్రతిమలను మండలంలోని వీధుల గుండా ఊరేగిస్తూ పిల్లలు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని సంబరాలు చేసుకుంటూ నిమజ్జనం చేయడం జరిగింది.

## సచివాలయంను తనిఖీ చేసిన ఎంపిడిఓ



గ్రామ సచివాలయ రికార్డులు పరిశీలిస్తున్న ఎంపిడిఓ శకుంతల

నల్లచెరువు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పి.కొత్త పల్లి పంచాయతీలోని గ్రామ సచివాలయాన్ని బుధవారం ఎంపిడిఓ శకుంతల తనిఖీ చేయ డం జరిగింది. సచివాలయ సిబ్బంది విధులకు గైర్హాజరు అవుతున్నట్లు సమాచారం రావడంతో తనిఖీ నిర్వహించారు. సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించాలని, వారికి కేటాయించిన డ్రెస్ కోడ్ తప్పకుండా ధరించా లని సూచించారు. సచివాలయంలో సిబ్బంది యొక్క హాజరు రిజిస్టర్‌ను, వివిధ రిజిస్టర్‌లను తనిఖీ చేస్తూ గ్రామ ప్రజల కోసం సచివాలయ వ్యవస్థను మన రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేశారని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారి సమస్యలను పరిష్కరించాలని, ఏదైనా సమస్యల ఉన్నచో తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

## మహిళా బిల్లు ఆమోదంపై బీజేపీ మహిళా కార్యకర్తలచే విజయోత్సవం



బీజేపీ మహిళా మోర్చా కార్యకర్తలు మహిళా బిల్లుపై విజయోత్సవం ఆచరిస్తున్నప్పటి దృశ్యం

బళ్లారి, సెప్టెంబర్20, ప్రభాతవార్త ; ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేంద్ర ప్రభుత్వం మహిళలకు రాజకీయంగా చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించిన నేపథ్యంలో నగరంలోని బీజేపీ జిల్లా కార్యాలయం ఎదుట వందలాది మంది బీజేపీ మహిళా మోర్చా కార్యకర్తలు బుధవారంనాడు బాణసంచా పేల్చి పరస్పరం స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంలో బీజేపీ మహిళా జిల్లా అధ్యక్షురాలు సుగుణ మాట్లాడుతూ ప్రధాని మోదీ ఎన్నో సంవత్సరాలుగా ఆచరణకు నోచుకోని 33 శాతం మహిళల రిజర్వేషన్ బిల్లును బుధవారంనాడు పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదం తెలపడం చరిత్రలో సువర్ణాక్షరాలతో లికించేరోజు ఈరోజు అని తెలిపారు. నూతన పార్లమెంట్ భవనం ప్రారంభించిన రోజే జరిగిన మొదటి పార్లమెంటు సమావేశంలో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి దేశంలో మహిళలందరికీ మంచి శుభవార్త చెప్పారని, చట్టసభల్లో మహిళలకు సమాన ప్రతిపత్తిని తీసుకొచ్చి మహిళల సబలీకరణకు నాంది పలికారన్నారు. ఈ సందర్భంలో బీజేపీ రైతు మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.గురులిం గన్నగౌడ మాట్లాడారు. ఈ సందర్భంలో ఎమ్మెల్సీ వై.ఎం. సతీష్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు మురహరగౌడ, ఎస్.మల్లన్నగౌడ, రామం జిని, రామకృష్ణ, శంకరప్ప, బాలచంద్ర, కార్పొరేటర్లు సురేఖమల్లన్నగౌడ, చేతన, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు డా.అరుణాకామినేని, సాధనా హీరేమట్, శశికళ, సుమారెడ్డి, అలివేలమ్మ, విజయలక్ష్మి, శైలజ, నీలమ్మ, పుష్ప, మేఘన, అన్నపూర్ణ, మమత, శబ్నం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిపై దాడి ఘటన....

### - హాస్టల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే భరత్‌రెడ్డి



హాస్టల్‌ను సందర్శించి వాచ్‌మెన్ దాడిలో గాయపడిన విద్యార్థిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి

బళ్లారి, సెప్టెంబర్20, ప్రభాతవార్త ; నగరంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌లో ఉంటున్న దళిత విద్యార్థి వైఎస్ దివాకర్‌పై వాచ్‌మెన్ జరిపిన దాడి ఘటన నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి సదరు వసతి గృహా న్ని సందర్శించి పరిశీలన జరిపారు. హాస్టల్‌లో విద్యార్థు లకు అంది స్తున్న భోజన వ్యవస్థ, విద్యార్థులకు అందించే సౌలభ్యాల గురించి వాకబు చేశారు. హాస్టల్ వార్డెన్ విద్యార్థుల పట్ల అలసత్వ ధోరణి అవలంభిస్తున్న తీరును విద్యార్థుల నుంచి తెలుసుకున్న ఎమ్మెల్యే వారి తీరుపై మండిపడ్డారు. విద్యార్థుల నుంచి హాస్టల్‌లో జరుగుతున్న అవకతవకల గురించి తెలుసుకున్నారు. హాస్టల్‌లో ఎక్కువగా నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు పైగా గ్రామీణ ప్రాంతాల నుంచి నగరాలకు చదువుకునేందుకు వచ్చిన నిరుపేద కుటుంబాలకు చెందిన గ్రామీణ ప్రాంతాల పిల్లలు, దళితులు, వెనకబడినవర్గాల పిల్లలే హెచ్చు సంఖ్యలో ఉంటున్నారని, అయితే హాస్టల్‌లో అస్తవ్యస్తతను చూసి వార్డెన్‌తో పాటు సంబంధిత సాంఘిక సంక్షేమశాఖ అధికారుల్ని నిలదీశారు. ఘటనకు విషాధం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే వాచ్‌మెన్ చేతిలో గాయపడిన వైఎస్ దివాకర్‌ను, తల్లిదండ్రులను పరామర్శించారు. ఇదే సందర్భంలో ప్రభుత్వం నుంచి పరిహార మొత్తాన్ని త్వరలో అందజేసేలా జిల్లాధికారికి సూచిస్తామని, నిందితుడు మనోహర్‌పాటిల్‌కు చట్టరీత్యా చర్య తీసుకునేలా పోలీసుశాఖకు తెలుపుతానని ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి విద్యార్థి తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టి.జగన్నాథ్(జగన్), హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## హెచ్‌ఎల్‌సీ కాలువలో కొట్టుకొచ్చిన పురుషుడి మృతదేహం

### - బొమ్మనహాల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు



హెచ్‌ఎల్‌సీ కాలువలో కొట్టుకొచ్చిని మృతదేహాన్ని బొమ్మనహాల్ పోలీసులు స్వాధీన పరుచుకున్నప్పటి దృశ్యం

బళ్లారి, సెప్టెంబర్20, ప్రభాతవార్త ; హెచ్‌ఎల్‌సీ కాలువ పరిధిలోని ఉప కాలువలో గుర్తు తెలియని పురుషుడి మృతదేహం కొట్టుకురాగా, బొమ్మన హాళ్ పోలీసులు మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చి, స్వాధీనం చేసుకు న్నారు. మృతుడికి సంబంధించిన వివరాలు తెలియకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతి చెందిన వ్యక్తి వయస్సు 30-35 సంవత్సరాల మధ్య వయస్సు ఉంటుందని, బొమ్మ నహాల్ మండలం గౌనూరు గ్రామం వద్ద మృతదేహం లభ్యమైనట్లు, మృతదేహానికి సంబంధించి సమాచారం కొరకు బొమ్మనహాల్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ నంబర్ 9346010584కు తెలపాలని ఎస్ఐ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## బీజేపీతో జేడీఎస్ పొత్తు

### - పార్టీ హైకమాండ్ నిర్ణయం సరైనదే

### - ఈనెల 28వ తేదీన కొప్పళలో జేడీఎస్ కోర్ కమిటీ సభ.... మీనళ్లి తాయన్న



పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న జేడీఎస్ పార్టీ ఎస్టీ విభాగం రాష్ట్ర మహా ప్రధాన కార్యదర్శి మీనళ్లి తాయన్న

బళ్లారి, సెప్టెంబర్20, ప్రభాతవార్త ; బీజేపీతో జేడీఎస్ పార్టీ పొత్తు విషయమై తమ జేడీఎస్ పార్టీ జాతీయ నాయకుడు హెచ్.డి.దేవేగౌడ తీసుకున్న నిర్ణయం సరైనదేనని జేడీఎస్ పార్టీ రాష్ట్ర ఎస్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మీనళ్లి తాయన్న తెలిపారు. నగరంలో బుధవారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన ఈనెల 28వ తేదీన కొప్పళలో జేడీఎస్ పార్టీ కోర్ కమిటీ సభ జరగనున్నదని పార్టీ సంఘటితం పరచడంతో పాటు కార్యకర్తల శ్రేయస్సు దృష్ట్యా వారిలో విశ్వాసం నింపేందుకు ఈ సభ జరుగుతుందన్నారు. మాజీ మంత్రి జి.టి.దేవేగౌడ అధ్యక్షతన రాయచూరు, కొప్పళ, విజయనగర, బళ్లారితో పాటు నాలుగు జిల్లాల పార్టీ నాయకుల, పదాధికారుల, కార్యకర్తల సభను ఏర్పాటు చేసినట్లు మాజీ సీఎం హెచ్.డి.కుమారస్వామి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సి.ఎం.ఇబ్రహీం పాల్గొంటారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తి అయినా ఉత్తమ పాలన అందించడంలో పూర్తిగా విఫలమయ్యిందని ఆరోపించారు. గ్యారెంటీ యోజనల పేరిట ప్రజల్ని మభ్యపెట్టి కాలయాపన చేస్తున్నారని, ప్రజలకు గ్యారంటీ యోజనల నుంచి ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయిందని తమ జేడీఎస్ పార్టీ నేతృత్వంలో ప్రజల తరపున పోరాటం జరిపేందుకు రూపురేఖలు సిద్ధం చేసుకుంటున్నామని, తాలూకా స్థాయి నుంచి మొదలుకొని జిల్లా, రాష్ట్రస్థాయి వరకు అంచలంచెలుగా ప్రభుత్వపు దుష్పరిపాలనపై ప్రజల్ని జాగృతం చేస్తామన్నారు. జిల్లాలోనో ఎటువంటి అభివృద్ధి జరగలేదు, సమాజ వ్యతిరేక కార్యకలాపాలైన మట్కా, పేకాట, జూదం, గంజాయి విక్రయాలు, నియంత్రణలోకి రాలేదు. భూమాఫియా పెరిగి సార్వజనికులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని తెలిపారు. బ్లాక్ మార్కెట్‌లో రేషన్ బియ్యం యథేచ్ఛగా అక్రమ రవాణా జరుగుతున్నా నియంత్రణ జరగలేదని, బళ్లారిలో రేషన్ బియ్యం అక్రమ రవాణా విషయంలో హత్య ఘటనలు జరిగాయని తెలిపారు. వీటిని నియంత్రించడంలేదని ఆరోపించారు. ఈ సందర్భంలో పార్టీ నాయకులు విజయ్‌కుమార్, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అమడగూరులో ఘనంగా వినాయక నిమజ్జనం



వినాయకుని విగ్రహాలను ఊరేగిస్తున్న దృశ్యం

అమడగూరు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

వినాయకచవితి సందర్భంగా అమడగూరు మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాల నిమజ్జన కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వినాయకుని వి గ్రహాలను వాహనాల్లో వుంచి ఊరేగింపుగా నిమజ్జన కార్యక్రమానికి తీసుకెళ్లారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ వెంకటనారాయణ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. నిమజ్జన కార్యక్రమంలో ఆయా గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం



వినాయకుని విగ్రహాన్ని నిమజ్జనానికి తరలిస్తున్న దృశ్యం



వినాయకుని విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న దృశ్యం

యాడికి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మండలంలో వినాయకచవితి పర్వదినం అనంతరం బుధవారం నిమజ్జనం కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జరిగింది. ఆదర్శ పాఠశాల సమీపంలోని నీటి కుంటలో యాడికి, రాయలచెరువు, చందన, తదితర గ్రామాలకు చెందిన వినాయకుని విగ్రహాలను నిమజ్జనం చేశారు. నిమజ్జనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తుగా అన్ని జా గ్రత్తలు చేపట్టినట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆయా గ్రామాలకు చెందిన వారు వినాయకుని విగ్రహాలను మేళతాళాలు, డప్పు వాయిద్యాలతో పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపులో రంగులు చల్లుకుంటూ ఆనందంగా పాల్గొన్నారు. అక్కడే స్నానాలు చేయడానికి నీటి ట్యాంకులతో నీటి వసతిని ఏర్పాటు చేశారు. నిమజ్జనం కార్యక్రమంలో భోజనాలు తెచ్చుకున్న భక్తులు తినడానికి అనువుగా స్థలాన్ని శుభ్రంగా వుంచారు. వారికి తాగడానికి నీటి వసతిని కూడా ఏర్పాటు చేశారు. పోలీసులు ఏర్పాటు చేసిన వసతులను భక్తులు వినియోగించుకుని వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రశాంతంగా నిర్వహించారు.

## ప్రశాంతంగా గణపయ్యల నిమజ్జనం



నిమజ్జనానికి బయలుదేరిన గణపయ్యలు

పుట్లూరు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మండలంలోని చింతకుంట, కందికాపుల, కడవకల్లు, అరకట వేముల, సూరేపల్లి, తక్కళ్లపల్లి, బాలాపురంతో పాటు పలు గ్రామాల్లో బుధవారం బొజ్జ గణయ్యల నిమజ్జనం ప్రశాం తంగా జరిగింది. గ్రామాల్లో ఎలాం టి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా సిఐ సుబ్రమణ్యం నేతృత్వంలో పోలీ సులు బందోబస్తు నిర్వహించారు. యువకులు గణపతి బొప్పా మోరియా అంటూ డప్పు వాయిద్యాల నడుమ కేరింతలు కొడుతూ నిమజ్జనం పూర్తి చేశారు.

## స్కూల్ పిల్లల బస్సు కోసం డిపో మేనేజర్‌కు వినతి



డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

పుట్లూరు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

స్కూల్ పిల్లల బస్సు కోసం బిజెపి మండల అధ్యక్షులు కుందూ శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం తాడిపత్రి ఆర్డీసి డిపో మేనేజర్ శంకర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్, జెడ్‌పిహెచ్ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు స్కూల్‌కు వెళ్లడానికి బస్సు సౌకర్యం లేదని తెలపడంతో మేనేజర్‌ను కలిసి తాడిపత్రి నుండి గరుగుచింతలపల్లి వెళ్లే బస్సు ఉదయం వచ్చే దారిలో పి.చింతలపల్లి మీదుగా తిరిగి సాయంత్రం కూడా అదే రూట్‌లో వెళ్లేవిధంగా మేనేజర్‌ను కోరడం జరిగిందన్నారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందించి గురువారం నుండి ఈ రూట్‌లో బస్సు వెళ్లేలా చూస్తామని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రామిరెడ్డి, నరసింహారెడ్డి, సూర్యనారాయణరెడ్డి, వెంకటయ్య, ఎస్సి మోర్చా మండల అధ్యక్షులు రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి రామాంజినేయులురెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుమలాపురంలో వినాయక నిమజ్జనం



నిమజ్జనానికి తీసుకెళుతున్న వినాయకుని విగ్రహాలు

యల్లనూరు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మండలంలోని తిరుమలాపురం గ్రామంలో సర్పంచు రామాంజులరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. వినాయకుని విగ్రహాలను వివిధ వాహనాల్లో ప్రత్యేకంగా అలంకరించి ఊరేగింపుగా తీసుకెళ్లి చిత్రావతి నదిలో నిమజ్జనం చేశారు. ఊరేగింపులో మంగళవాయిద్యాలు, యువత ఆనందోత్సాహాల నడుమ రంగులు చల్లుకుంటూ సాగింది. నిమజ్జన కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## జంబులపాడులో వినాయక నిమజ్జనం



నిమజ్జనానికి వినాయకున్ని తీసుకెళుతున్న దృశ్యం

తాడివత్రి రూరల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మండలంలోని జంబులపాడు గ్రామంలో బుధవారం వినాయకుని నిమజ్జనం ప్రశాంతంగా జరిగింది. గ్రామంలో భక్తులు కలిసి వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. భక్తిశ్రద్ధలతో స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం మేళతాళాలు, బాణసంచా నడుమ గ్రామవీధుల్లో ఊరేగింపుగా తీసుకెళ్లి గ్రామ సమీపంలోని కుంటలో నిమజ్జనం చేశారు. భక్తులు నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొని రంగులు చల్లుకుంటూ ఆనంద ం వ్యక్తం చేశారు. అదేవిధంగా పుట్లూరురోడ్డులోని ఆర్డీటి కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి సమీపంలోని వంకలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సుధాకర్‌నాయుడు, భక్తులు పాల్గొన్నారు.

## యల్లనూరులో ఘనంగా వినాయక నిమజ్జనం



నిమజ్జనానికి తీసుకెళుతున్న వినాయకుని విగ్రహాలు

యల్లనూరు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

గత మూడు రోజులుగా పూజలందుకున్న గణనాథులు బుధవారం యువత ఆనం దోత్సాహాల నడుమ నిమజ్జనం అయ్యాయి. మండల కేంద్రంలోని కోటవీధి, బిసి కాలనీ, పాతపేట, శ్రీలక్ష్మీన రసిం హస్వామి దేవాలయం, ఆంజనేయస్వామి దేవాలయం, రామా లయం, కొత్త రూములు తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాలను వివిధ వాహనాల్లో ప్రత్యేకంగా అలంకరించి ఊరేగింపుగా తీసుకెళ్లి చిత్రావతి నదిలో నిమజ్జనం చేశారు. ఊరేగింపులో ఆద్యంతం షెరీడ్రమ్స్, మంగళవాయిద్యాలు, యువత ఆనందోత్సాహాల నడుమ రంగులు చల్లుకుంటూ సాగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ రామకృష్ణ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## బాధిత కుటుంబానికి సహాయం



సరుకులు అందచేస్తున్న దృశ్యం

అనంతపురం ఓల్డ్‌టౌన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జగదీష్ కుటుంబానికి నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచి వారి కుటుంబానికి నిత్యావసరవస్తువులతో పాటు ఆర్థిక సహాయాన్ని అందించారు. బుధవారం ట్రస్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి దాదాపు 10 వేల రూపాయల విలువ చేసే మూడు నెలలకు సరిపడా సరుకులు, రెండు బియ్యం ప్యాకెట్లు, 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కవిన్ ఆదిత్య, జగదీష్ తండ్రి నరసింహులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన భాగవత సప్తాహం



జ్యోతిప్రజ్వలన చేస్తున్న దృశ్యం

అనంతపురం ఓల్డ్‌టౌన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

భాద్రపద మాసం పురస్కరించుకుని సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో అశోక్‌నగర్‌లోని శ్రీరామసమేత సత్యనారాయణస్వామి దేవాలయంలో భాగవత సప్తాహం బుధవారం నుండి ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ఈ నెల 26వతేదీ వరకు 7 రోజుల పాటు సాయంత్రం 6 నుండి 8గంటల వరకు కొనసాగనుంది. ఈ కార్యక్రమాన్ని దేవాదాయశాఖ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా హాజరై శ్రీకృష్ణునికి పూజలు నిర్వహించి అనంతరం జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో పరీక్షిత్ మహారాజ్ సుఖమహర్షి ద్వారా భాగవతాన్ని విని మోక్షం పొందాడని అటువంటి భాగవతాన్ని వినడం అందరి అదృష్టమని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యనారాయణస్వామి దేవాయం ఉపాధ్యక్షులు వెంకటకృష్ణారెడ్డి, కమిటీ సభ్యులు జగన్నాథ్, భూపాలం కిషోర్, సాయి ట్రస్ట్ సభ్యులు నారాయణ, రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై జిల్లా,మండల పరిషత్ ద్వారా పరిష్కారానికి కృషి

### - జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి



అమరాపురం జడ్పిటిసి దృశ్యం

అమరాపురం,సెప్టెంబర్ 20 ,ప్రభాతవార్త: అమరాపురం జడ్పిటిసిగా రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అమరాపురం జడ్పిటిసి స్వారక్క నరసింహ మూర్తి విలేఖరుల సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా జమస్యలను ఎల్లవేళల సరిష్కారానికి జిల్లా పరిషత్ మరియు మండల పరిషత్ ద్వారా కృషి చేశా నని,అదేవిధంగా జిల్లా స్థాయి ముఖ్య అధికారులు,ఇంచార్జ్ మంత్రులు స్థానిక ప్రజా ప్రతి నిదుల దృష్టికి కూడా తీసుకెళ్లి పరిష్కరించినట్లు పేర్కొన్నారు.ప్రధానంగా మండలంలోని రోడ్ల సమస్యలు,ప్రజలకు ఆరోగ్యపరంగా డాక్టర్లతో పాటు అంబులెన్స్ సౌకర్యం,అంగన్వాడిఒ భవనాల నిర్మాణం,రెవెన్యూ మరియు త్రాగునీటి వసతి ఇతర శాఖల సమస్యలను జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి రెండు సంవత్సరాల్లో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను తన వంతు చేపట్టినట్లు వివరిం చారు. ముఖ్యంగా మండలంలో జిల్లా పరిషత్ నిధుల కింద దాదాపు 30 లక్షలు చెల్లించి అలదపల్లి,శివరం,కెంకెర,గణేహళ్లి తదితర గ్రామాల్లో సీసీ రోడ్లు,డ్రైనేసీ వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలో పలు అభివృ ద్ధి కార్యక్రమాలకు జిల్లా ఇంచార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రాయచంద్రారెడ్డి,జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మరియు ప్రజా ప్రతినిదులు.జిల్లా ఉన్నతాధికారల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.పార్టీని జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించినప్పటి నుండి సామాన్య కార్యకర్తగా ఆయన అడుగు జాడల్లో నడవడంతో నాకు జడ్పిటిసిగా అవకాశం వచ్చింది అన్నారు.ఎల్లవేళల కష్టపడి ప్రలకు అందుబాటులో ఉండి సేవ చేయడానికి ముందుటానన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో చంద్రబాబు అరెస్టు ద్వారా తెలుగు దేశం పార్టీ నాయకులు ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డిని దూషిస్తు న్నారని,ఇది ఏమాత్రం సమంజసం కాదు అన్నారు.రాష్ట్రంలో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రతి నిరుపేదకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని కొనియాడారు.గత తెలుగుదేశం పార్టీలో జన్మభూమి కమిటీలకు మాత్రమే లబ్ధిచేకూరింది అన్నారు. నిస్వార్థంగా సేవ సేస్తున్న ఏకైక ముఖ్య మంత్రిగా దేశంలోనే జగన్‌మోహన్‌రెడ్డికి పేరు ఉందన్నారు.

